Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 24] AMARAVATI, TUESDAY, 1st DECEMBER, 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 1st December, 2020.

## L. A. Bill No. 24 of 2020

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Act, 2020. *Short title and commencement.*

(2) (a) section 2 of the Act shall be deemed to have come into force on and from 12.09.2020.

(b) section 3 (i) and (ii) of the Act shall be deemed to have come into force on and from 21.07.2020 and the remaining clause (iii) shall be deemed to have come into force on and from 25.05.2018.

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005 (herein after referred to as the Principal Act), in Schedule V, for the expression "14.5%", the expression "24.5%" shall be substituted. *Amendment to Schedule V.* *Act No. 5 of 2005.*

3. In the Principal Act, in Schedule VI, - *Amendment to Schedule VI.*

(i) in column No.(4) "Rate of tax", against item No.2 "Petrol", for the expression "31% + Rs.2.76/- per litre", the expression 31% + Rs.4/- per litre" shall be substituted.

(ii) in column No.(4) "Rate of tax", against item No.5 "All kinds of Diesel Oils including C-9", for the expression "22.25% + Rs.3.07/- per litre", the expression "22.25% + Rs.4/- per litre", shall be substituted.

(iii) in Explanation IV, under Note, in item (1), for the expression "M/s Essar Oil Limited", the expression "M/s Nayara Energy Limited" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax Act, 2005 (Act No.5 of 2005) was introduced in the state with effect from 01.04.2005 providing for levy and collection of tax on intra state sales and purchases of Goods. After introduction of Andhra Pradesh Goods and Services Tax (Act No. 16 of 2017) with effect from 01.07.2017, all the Goods except five petroleum products namely Crude Oil, Petrol, Diesel, Natural Gas and Aviation Turbine Fuel (ATF) and Liquor for human consumption were subsumed in GST. The state continues to levy taxes on the non-GST Goods specified above.

Under the Andhra Pradesh Value Added Tax Act, 2005 while Natural gas is taxed @ 14.5% under Schedule V of the Act, Petrol and Diesel are taxed at the rates of 31%+Rs.2.76 per litre and 22.25%+Rs.3.07/- per litre respectively under Schedule VI of the Act. Government, with a view to augment the revenues of the State to meet the increased expenditure on health care and to implement the Pro Poor welfare schemes, in the background of steep fall in revenue receipts on account of closure of businesses due to COVID-19 lockdown for more than three months, in the first and second quarters of the financial year, have decided to revise the tax rates on Natural gas by 10% and on petrol and diesel by Rs. 1.24/- per litre and Rs.0.93/- per litre respectively by suitably amending Schedules V and VI of the Act. Accordingly, the tax rate on Natural gas was revised vide notification in G.O.Ms.No.265, Revenue (CT-II) Department, Dated: 12.09.2020 and the tax rates on petrol and diesel were revised vide notification in G.O.Ms.No.204, Revenue (CT-II) Department, dated:20.07.2020 with effect from 21-07-2020.

Further M / s Essar Oil Limited which is listed as one of the Oil Companies under Explanation IV of Schedule VI of the Andhra Pradesh Value Added Tax Act, 2005 has informed that the name of the Company was changed as M/s Nayara Energy Limited after following due process.

Therefore the name M/s Essar Oil Limited shall have to be replaced with the name M/s Nayara Energy Limited under Schedule VI of the Act.

Sub-section (2) of section 79 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 mandates introduction of a bill in the State Legislature for replacing the notifications issued under sub section (1) during the sessions immediately following the date of issue of notifications.

The Bill seeks to give effect to the two notifications mentioned above and to change the name of M/s Essar Oil Limited to M/s Nayara Energy Limited.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES).

## FINANCIAL MEMORANDUM

The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020 seeks to replace the notifications issued revising the tax rates on Natural gas, Petrol and Diesel. The revision of tax rate on Natural gas yields additional revenue of about Rs.200 Cr per annum and the revision of tax rates on petrol and diesel yields an additional revenue of about Rs.570 cr per annum.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES).

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY**

The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES).

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2020, డిసెంబరు నెల, 1వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2020లోని 24వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది,-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) (ఎ). ఈ చట్టములోని 2వ పరిచ్ఛేదము 12-09-2020వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోకి వచ్చినట్లు భావించబడవలెను.

(బి) చట్టములోని 3వ పరిచ్ఛేదములోని (i) మరియు (ii)లు 21-07-2020వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోకి వచ్చినట్లు బావించబడవలెను మరియు మిగిలిన ఖండము (iii) 25-05-2018వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోకి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని అనుసూచి Vలో "14.5 శాతం", అను పదబంధమునకు బదులుగా "24.5 శాతం" అను పదబంధమును ఉంచవలెను. అనుసూచి-Vకి సవరణ. 2005లోని 5వ చట్టము.

3. ప్రధాన చట్టములోని, అనుసూచి-VIలో,- అనుసూచి-VIకి సవరణ.

(i) 4వ గడి "పన్ను రేటు"లో 2వ ఐటమ్ "పెట్రోలు"కు ఎదురుగా "లీటరు ఒక్కింటికి 31 శాతం + రూ. 2.76/-" అను పదబంధమునకు బదులుగా "లీటరు ఒక్కింటికి 31 శాతం + రూ. 4/-" అను పదబంధమును ఉంచవలెను.

(ii) 4వ గడి "పన్ను రేటు"లో 5వ ఐటమ్ "సి-9తో సహా అన్ని రకముల డీజిల్ ఆయిల్స్"కి ఎదురుగా "లీటరు ఒక్కింటికి 22.25 శాతం + రూ. 3.07/-" అను పదబంధమునకు బదులుగా "లీటరు ఒక్కింటికి 22.25 శాతం + రూ. 4/-" అను పదబంధమును ఉంచవలెను.

(iii) ఐటమ్ (1)లో, నోట్ కింద, IVవ విశదీకరణలో "మెస్సర్స్ ఎస్సార్ ఆయిల్ లిమిటెడ్" అను పదబంధమునకు బదులుగా "మెస్సర్స్ నయార ఎనర్జీ లిమిటెడ్" అను పద బంధమును ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

వస్తువుల అంతర్ రాష్ట్ర అమ్మకములు మరియు కొనుగోళ్ళపై పన్నును విధించి వసూలు చేయుటకు వీలుకల్పిస్తూ 1-4-2005 నుండి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 (2005లో 5వ చట్టము)ను ప్రవేశపెట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను (2017లో 16వ చట్టము)ను ప్రవేశపెట్టిన తరువాత, 1-7-2017 నుండి ఐదు పెట్రోలియం ఉత్పత్తులు అంటే ముడిచమురు, పెట్రోలు, డీజిలు, సహజవాయువు మరియు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటిఎఫ్) మరియు మానవ వినియోగమునకై మద్యము తప్ప అన్ని వస్తువులను జీఎస్టిలోనికి చేర్చటం జరిగింది. పైన నిర్దిష్టపరచిన జీఎస్టి యేతర వస్తువులపై రాష్ట్ర ప్రభుత్వం పన్నులను విధించుటను కొనసాగిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 క్రింద, సహజ వాయువుపై 14.5 శాతం పన్నును చట్టములోని అనుసూచి-V క్రింద విధించడం జరిగింది. కాగా, చట్టములోని అనుసూచి- VI క్రింద పెట్రోలు మరియు డీజిలుపై వరుసగా లీటరు ఒక్కింటికీ 31% + రూ.2.76/- మరియు లీటరు ఒక్కింటికి 22.25% + రూ.3.07/- రేట్ల చొప్పున పన్నును విధించడం జరిగింది. ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరపు మొదటి మరియు రెండవ త్రైమాసికాలలో మూడు నెలలకు పైబడి కోవిడ్-19 లాక్‌డౌన్ కారణంగా వ్యాపారాలు మూతపడినందున రెవెన్యూ రాబడులు బాగా పడిపోయిన నేపథ్యంలో ఆరోగ్య సంరక్షణపై మరియు పేదలకు అనుకూలమైన సంక్షేమ పథకాలను అమలుపరచడానికై పెరిగిన ఖర్చును భరించడానికి గాను రాష్ట్రంలో రాబడులను పెంచే ఉద్దేశ్యంతో చట్టంలోని V మరియు VI అనుసూచిలను తగిన విధంగా సవరించడం ద్వారా సహజవాయువుపై 10% మరియు పెట్రోలు మరియు డీజిలుపై వరుసగా లీటరు ఒక్కింటికి రూ.1.24/- మరియు లీటరు ఒక్కింటికి రూ.0.93/- రేట్ల చొప్పున పన్నును సవరించాలని నిర్ణయించింది. ఆ ప్రకారంగా, 12-9-2020 తేదీగల రెవెన్యూ (సిటి-II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.265లోని అధిసూచన ద్వారా సహజవాయువుపై పన్ను రేటును మరియు 20-7-2020 తేదీగల రెవెన్యూ (సిటి-II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.204లోని అధిసూచన ద్వారా పెట్రోలు మరియు డీజిలుపై పన్ను రేట్లను 21-7-2020 తేదీనుండి సవరించడం జరిగింది.

అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005కు గల అనుసూచి-VI లోని విశదీకరణ IV క్రింద చమురు కంపెనీల జాబితాలో ఒకటిగా ఉన్న మెస్సర్స్ ఎస్సార్ ఆయిల్ లిమిటెడ్, తగిన ప్రక్రియను అనుసరించిన తరువాత మెస్సర్స్ నయారా ఎనర్జీ లిమిటెడ్‌గా కంపెనీ పేరును మార్చినట్లు తెలియచేసింది. అందుచేత, ఈ చట్టములోని అనుసూచి-VI క్రింద మెస్సర్స్ ఎస్సార్ ఆయిల్ లిమిటెడ్ పేరుకు బదులుగా మెస్సర్స్ నయారా ఎనర్జీ లిమిటెడ్ పేరును చేర్చవలసి ఉంటుంది.

అధిసూచన జారీ తేదీకి అవ్యవహితానంతర అధివేశనములలో ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీ చేసిన అధిసూచనలను ప్రతిస్థాపన చేయుట కొరకు రాష్ట్ర శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టుటకై ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) ఆదేశిస్తున్నది.

ఈ బిల్లు, పైన పేర్కొన్న రెండు అధిసూచనలను అమలుపరచుటకు మరియు మెస్సర్స్ ఎస్సార్ ఆయిల్ లిమిటెడ్ పేరును మెస్సర్స్ నయారా ఎనర్జీ లిమిటెడ్‌గా మార్పు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (3వ సవరణ) బిల్లు, 2020, సహజ వాయువు, పెట్రోలు మరియు డీజిలుపై పన్ను రేట్లను సవరిస్తూ జారీచేసిన అధిసూచనలను ప్రతిస్థాపన చేయుటకు ఉద్దేశిస్తున్నది. సహజ వాయువుపై పన్ను రేటును సవరించుట వలన సంవత్సరమునకు దాదాపు రూ. 200 కోట్లు అదనపు రాబడి లభిస్తుంది. మరియు పెట్రోలు, డీజిలుపై పన్ను రేట్లను సవరించుట వలన సంవత్సరమునకు దాదాపు రూ. 570 కోట్ల అదనపు రాబడి లభిస్తుంది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
అబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.